క్లుప్తంగా

16న కేసీఆర్ కప్ వాలీబాల్ టోర్నమెంట్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేటీఆర్

చందుర్తి (వేములవాడ): మండలంలోని మల్యాలలో ఈ నెల 16,17న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేసీఆర్ కప్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కేసీఆర్ కప్ వాలీబాల్ యూత్ అసోషియేషన్ నిర్వాహకులు ఈర్లపెల్లి రాజు తెలిపారు. కాగా ఈ టోర్నమెంట్ పోస్టర్లను మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదగా శుక్రవారం ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ12వేలు, ద్వితీయ బహుమతిగా రూ,7వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు, నాలుగోవ బహుమతిగా రూ.3వేల నగదుతో పాటు షీల్డ్‌లను అందజేయనున్నట్లు నిర్వాహకులు రాజు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 773198884, 7095353096, 8688493277 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సన్మానం



సిరిసిల్ల: సిరిసిల్ల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌ను సిరిసిల్ల పద్మశాలీ సంఘం శుక్రవారం సన్మానించారు. వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ చంద్రశేఖర్ సిరిసిల్ల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. సిద్దిపేట మెడికల్ కాలేజీకి ఆయన తొలి ప్రిన్సిపాల్‌గా సేవలు అందించారు. పద్మశాలీ సంఘం ప్రతినిధులు కొండా ప్రతాప్, మోర రవి, సుంచు ప్రకాశ్, కట్ల సతీశ్, బీమని రామచంద్రం, మార్గం లక్ష్మణ్, గాజుల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

కాలువ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న టెస్కాబ్ చైర్మన్

గంభీరావుపేట(సిరిసిల్ల): మండలంలోని నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు ఎడమ కాలువను టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఎడమ కాలువ చివరి ఆయకట్టు వరకు సాగునీరందే విధంగా సొంత ఖర్చులతో కాలువ పూడికతీత పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మానేరు నుంచి వచ్చే ప్రతి నీటిబొట్టును యాసంగి పంటలకు వినియోగించుకోవాలన్నారు. మండలకేంద్రానికి చెందిన కేంద్ర సహకార బ్యాంకు రుణాల ద్వారా లబ్ధిదారులకు రెండు కార్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో రాజిరెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు కొండూరిని సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఎంపీపీ మానస, బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



మేడిపెల్లి సత్యంను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కరీంనగర్‌లో కలిసి, అభినందనలు తెలిపారు. మండలంలోని కోరుట్లపేటకు చెందిన సత్యం చొప్పదండి ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి ఉన్నారు.

సామూహిక హోమాలు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక హోమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ అనిత రవీందర్, ఎంపీటీసీ అంతయ్య పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి

వేములవాడ: వేములవాడ మున్సిపల్‌లోని 11 వార్డులో వీధికుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీప్రజలు, ద్విచక్రవాహనదారులపై దాడిచేస్తున్నాయన్నారు. అధికారులు కుక్కల బారినుంచి కాపాడాలని కోరారు.

అభయహస్తం అందేనా?

- 2009లో ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- రద్దు చేసిన గత ప్రభుత్వం
- జిల్లాలో వాటాధనం చెల్లించిన 60,881 మంది
- రూ.2.34కోట్లు ప్రభుత్వ బకాయిలు
- ఏళ్లుగా జమకాని డబ్బులు
- కొత్త ప్రభుత్వంపైనే ఆశలు



సమావేశమైన మహిళా సంఘం సభ్యులు (ఫైల్)

చందుర్తి(వేములవాడ): స్వశక్తి సంఘాల్లో మహిళలకు ఆదాయ భద్రత కల్పించి వృద్ధాప్యంలో భరోసాగా నిలిచేందుకు 2009లో అప్పటి ప్రభుత్వం అభయహస్తం పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఈ పథకాన్ని ప్రభుత్వం రద్దుచేసింది. జిల్లావ్యాప్తంగా ఈ పథకంలో డబ్బుల చెల్లించిన మహిళలు కొత్త ప్రభుత్వం హయాంలోనైనా డబ్బులు చేతికందుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

2009లో ప్రారంభం

2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో అభయహస్తం పథకాన్ని ప్రారంభించారు. వృద్ధాప్యంలో రూ.500 పింఛన్‌తోపాటు 18 నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు బీమాభద్రత కల్పించేందుకు ఈ పథకం ఉద్దేశం. స్వశక్తి సంఘంలోని ప్రతి మహిళ తమ వాటాధనంగా ఏడాదికి రూ.365 చెల్లించాలి. ఈ పథకంలో చాలామంది మహిళలు ఐదేళ్లపాటు చెల్లించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో వాటాధనం చెల్లింపులను నిలిచిపోయాయి.

ప్రకటనలతో మభ్యపెట్టిన గత ప్రభుత్వం

అభయహస్తం పథకాన్ని రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం మహిళల వాటాధనాన్ని తిరిగి చెల్లిస్తామని చాలాసార్లు ప్రకటించింది. కానీ ఒక్కరికి రూపాయి తిరిగి ఇవ్వలేదు. జిల్లావ్యాప్తంగా 60,881 మంది ఈ పథకంలో సభ్యులుగా చేరి రూ.2.34 కోట్లకు పైగా వాటాధనం చెల్లించారు. మహిళల సొమ్మును చెల్లించేందుకు సంబంధిత అధికారుల ద్వారా రెండేళ్ల క్రితం ఖాతానంబర్లు సేకరించినా వారి సొమ్ము చెల్లించలేదు. గతేడాది మార్చిలో అప్పటి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు సంబంధిత శాఖకు చెక్కుల ద్వారా డబ్బులు జమచేశామని ప్రకటించారు. కానీ మహిళలకు డబ్బులు మాత్రం చెల్లించలేదు.

ప్రయోజనాలెన్నో..

అభయహస్తం పథకంలో వృద్ధాప్యంలో పింఛన్ డబ్బులే కాకుండా ఉన్న ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాటాధనం చెల్లించేందుకు వారు ముందుకొచ్చారు. ఈ పథకంలో చేరినవారి పిల్లలు 9, 10వ తరగతులతోపాటు ఇంటర్, ఐటీఐ కోర్సులు చదివే వారి సంవత్సరానికి రూ.1200 చొప్పున ఇద్దరు పిల్లలకు స్కాలర్‌షిప్ చెల్లించేవారు. అభయహస్తం ప్రీమియం డబ్బులు సహజంగా మరణిస్తే రూ.30వేలు, ప్రమాదవశాత్తు మృతిచెందితే రూ.70వేలు నామినీలకు చెల్లించేవారు. ఈ పథకం రద్దు చేయడంతో చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వలేదు.

వివరాలు ఇలా..

బోయినపల్లి మండలంలో 4,909 సభ్యులుండగా రూ.18,89,965 బకాయిలున్నాయి. చందుర్తి 3,176 సభ్యులకు రూ.12,22,760, ఇల్లంతకుంట 5,497 సభ్యులకు గాను రూ.21,16,345 గంభీరావుపేటలో 6,067 సభ్యులుండగా రూ.23,35,795, కోనరావుపేటలో 5,860 సభ్యులుండగా రూ. 22,56,100, ముస్తాబాద్‌లో 6,439 సభ్యులకు రూ.24,79,015 రుద్రంగిలో 2,104కు రూ. 8,10,040, సిరిసిల్లలో 7,268లకురూ.27,98,180 తంగళ్లపల్లిలో 3, 780లకు రూ.14,55,300, వీర్నపల్లిలో 1,520లకు రూ. 5,85,200, వేములవాడ అర్బన్‌లో 5,615కు రూ.21,61,775లు. వేములవాడ రూరల్‌లో 3,321లకు గాను రూ.12,78,585, ఎల్లారెడ్డిపేటలో 5,325 సభ్యులకు రూ.20,50,125 బకాయిలున్నాయి.

రెండేళ్లుగా ఎదురుచూపు



అభయహస్తం పథకంలో డబ్బులు చెల్లిస్తే పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందుతాయన్న భరోసాతో డబ్బులు చెల్లించాం. ఐదేళ్ల తర్వాత ఈ పథకం రద్దు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. రెండేళ్ల క్రితం డబ్బులు చెల్లిస్తామని బ్యాంకు ఖాతా నంబర్లు తీసుకున్నారు. ఇంకా డబ్బులు జమకాలేదు.

– మేడిశెట్టి వినోద, మహిళా సంఘం సభ్యురాలు, చందుర్తి

ఖాతా నంబర్లు పంపించాం



అభయహస్తం లబ్ధిదారులకు డబ్బులు బ్యాంకు ఖాతాలో జమచేస్తామని, వారి ఖాతా నంబర్లను సేకరించి పంపించాం. నేరుగా వారి ఖాతాల్లోకి డబ్బులు జమచేస్తారని అనుకున్నాం. కానీ డబ్బులు ఇంకా పడలేదని లబ్ధిదారులు చెబుతున్నారు.

– రజిత, ఐకేపీ ఏపీఎం, చందుర్తి

పేదల మేలుకోసమే 'ప్రజాపాలన'

రుద్రంగి(వేములవాడ): పేద ప్రజలకు మేలు చేసేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వీరుని తండాలో ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ సహకారంతో వేములవాడ నియోజకవర్గంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఎంపీడీవో శంకర్, సర్పంచ్ మీనా, నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు తీపిరెడ్డి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మల్కపేటలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాపాలనకు విశేషస్పందన

మల్కపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆయా గ్రామాల్లో తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. నాగారం, రామన్నపేట, మల్కపేట, శివంగాలపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కలిపి మొత్తం 1623 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.

వేములవాడరూరల్: ఆరు గ్యారంటీలను అందిస్తుందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వట్టెంలలో ప్రజాపాలనలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా అభిమాని ఆయన సమక్షంలో గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో మొక్కు చెల్లించాడు. మరో అభిమాని బర్ల అనుదీప్ ఆది శ్రీనివాస్ గెలుపు సందర్భంగా మేడిపల్లి మండలం కాచారం నుంచి వేములవాడకు పాదయాత్ర చేసి ఆయనను కలిశారు. గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించారు.



కోనరావుపేట: మల్కపేటలో మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

బోయినపల్లి(చొప్పదండి): ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గుండన్నపల్లిలో జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, వేములవాడ ఆర్డీఓ పులి మధుసూదన్‌తో కలిసి ప్రజాపాలనలో పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అగ్రహారం గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామసభకు హాజరై మాట్లాడారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీధర్, సర్పంచ్ ఉరడి రాంరెడ్డి, ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి, తదితరులున్నారు.



తంగళ్లపల్లి : అనంతారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ వెంకటరమణ రెడ్డి

ముస్తాబాద్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని తహసీల్దార్ గణేశ్ అన్నారు. మండలంలోని సేవాలాల్‌తండా, రాంరెడ్డిపల్లె గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు.

గంభీరావుపేట: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండూరు గాంధీబాబు అన్నారు. ముచ్చర్లలో నిర్వహించిన ప్రజాపాలనలో పాల్గొన్నారు. అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.

తంగళ్లపల్లి: మండలంలోని అనంతారంలో శుక్రవారం ప్రజాపాలనను ఎంపీపీ వుట్కూరి వెంకటరమణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుష్పలత నాగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ శ్యామ్, అధికార ప్రతినిధి పసుల వెంకట్, గ్రామశాఖ లక్ష్మీనారాయణ, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆలయ అభివృద్ధికి కృషిచేయాలి

ముస్తాబాద్: పోతుగల్‌లోని శ్రీశివకేశవుల ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని కమిటీ సభ్యులు తీర్మానించారు. ఆలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో చర్చించారు. రెండు ఆలయాల్లో పూజార్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దీప, ధూప, నైవేద్యాలకు నిధులు సమకూర్చాలన్నారు. అర్చక స్వాములకు రెండు గదులు నిర్మించేందుకు నిధుల సమీకరణ చేపట్టాలన్నారు. కమిటీ చైర్మన్ మల్హర్‌రావు రూ.15లక్షల విరాళం అందజేశారు. ఆలయ కమిటీ బాధ్యులు మల్హర్ రావు, సర్పంచ్ గౌతంరావు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ రాజీనామాకు ఆమోదం

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్‌శర్మ తన పదవికి రాజీనామా చేస్తూ మున్సిపల్ కమిషనర్ అన్వేశ్‌కు లేఖను గతనెల 7న అందజేశారు. ఈ రాజీనామా పత్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి కార్యాలయానికి పంపగా హాజరై వివరణ ఇవ్వాలని కలెక్టర్ మధు రాజేందర్‌శర్మను కోరారు. దాంతో మధు రాజేందర్‌శర్మ హాజరై తన రాజీనామాను ఆమోదించాలని వాంగ్మూలం ఇవ్వడంతో శుక్రవారం ఆమోదం తెలిపింది. రాజీనామా ఆమోదించి సమాచారాన్ని మున్సిపల్ కార్యాలయం, రాష్ట్ర ఎన్నికల అధికారికి కూడా పంపామని కమిషనర్ తెలిపారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎంపీ నిధులతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస రాజు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు నీరందించాలి

ముస్తాబాద్: ఎగువమానేరు ప్రాజెక్టు కుడికాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించాలని పోతుగల్, తెర్లుమద్ది రైతులు నీటిపారుదలశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులోకి మల్లన్నసాగర్ నీటిని తరలించి, యాసంగి సాగుకు తమకు నీరు విడుదల చేయాలని కోరారు. మల్లన్నసాగర్ నీటిని ముస్తాబాద్ పెద్ద చెరువుకు తరలించి, అక్కడి నుంచి పంట పొలాలకు నీరందించాలని కోరారు.

హద్దులు నిర్ణయించాలి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వెనుక ఉన్న తిమ్మాస్‌కుంటను కొందరు రైతులు ఆక్రమించారని, కుంటకు హద్దులు నిర్ణయించాలని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ శుక్రవారం తహసీల్దార్ రాంచంద్రంకు వినతి పత్రం అందజేశారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

బోయినపల్లి: మండలంలోని స్తంభంపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి ఆధ్వర్యంలో పలువురు యువకులు శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందించారు. స్తంభంపల్లి హామ్లెట్ చంద్రగిరిపల్లిలో వీధిదీపాల ఏర్పాటుకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

కేక్ కట్‌చేసిన నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని మహంకాళి ఆలయం వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

కోనరావుపేట: మండలంలోని పల్లిమక్తలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా జిన్న అనిల్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఆదరవేణి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జిన్న రాజయ్య, కోశాధికారిగా చిద్రవేణి నరేశ్, కార్యవర్గ సభ్యులుగా ఎస్ సత్తయ్య, శ్రీనివాస్, అంజయ్య, ప్రభాకర్, చందు, లచ్చిరెడ్డి, నాగేందర్, గంగరాజు, రమేశ్, శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం

మండలకేంద్రంలోని రెడ్డి సంక్షేమసంఘం అధ్యక్షుడిగా కస్తూరి తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం సమావేశమైన సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రాస రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్ల నారాయణ రెడ్డి, కోశాధికారిగా కస్తూరి రణధీర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులుగా కరెడ్ల రమేశ్‌రెడ్డి, కస్తూరి భగవంతరెడ్డి, శివారెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 12 మందికి జైలు

వేములవాడఅర్బన్: వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 12 మందికి జైలుశిక్ష పడింది. శుక్రవారం జరిమానతో పాటు జైలు శిక్ష విధించినట్లు వేములవాడ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

అన్నివిధాలా 'మానాల' అభివృద్ధి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ఆది శ్రీనివాస్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

రుద్రంగి(వేములవాడ): మానాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని మానాలలో కృతజ్ఞత సభ నిర్వహించారు. మహిళలు మంగళ హారతులు, బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికి పెద్దఎత్తున ర్యాలీ తీశారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి, సేవాలాల్ మహారాజ్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి మానస, నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు తీపిరెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూము జలపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరు

మండల కేంద్రానికి చెందిన ఇప్ప రాజిరెడ్డి, లక్ష్మీ దంపతుల కుమారుని వివాహ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

వేములవాడరూరల్: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మర్రిపల్లిలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు, బహుమతులను అందజేశారు. పోటీల్లో 38 జట్లు పాల్గొనగా తంగళపల్లి జట్టు మొదటిస్థానంలో గెలుపొందగా ద్వితీయ స్థానంలో జయవరం నిలిచింది. గెలుపొందిన జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం బాలరాజుపల్లిలో గ్రామ పంచాయతీ, మహిళా సంఘ భవనాలను ప్రారంభించారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ ఏశ వాణి, సర్పంచులు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

గంభీరావుపేట(సిరిసిల్ల): మండలంలోని సముద్రలింగాపూర్, నర్మాల, నాగంపేట, కొత్తపల్లిలో జలశక్తి కేంద్ర అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఆయా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులు, మొక్కల పెంపకం, గురించి తెలుసుకున్నారు. అధికారులు గణేశ్‌కుమార్ బరణ్వాల్, డైరెక్టర్ లక్ష్మీనారాయణ, దామోదర్, డీఆర్‌డీవో శ్రీనివాస్, అడిషనల్ డీఆర్‌డీవో మదన్‌మోహన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మొక్కనాటుతున్న కేంద్రబృందం సభ్యులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): కేంద్ర జలశక్తి అభియాన్ బృందం మండలంలోని దుమాలలో పర్యటించింది. ఉపాధిహామీలో భాగంగా గ్రామంలోని కొత్త చెరువులో చేపట్టిన అభివృద్ధి పనులు, పూడికతీత పనుల పరిశీలించారు. చెరువు కట్టపై మొక్కనాటారు. కేంద్రబృందం సభ్యులు గణేశ్‌కుమార్ భన్వర్, డీఆర్డీవో శ్రీనివాస్, అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్ర

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి, బావుసాయిపేటలో అయోధ్య రాముడి అక్షింతలతో శుక్రవారం శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని వేంకటేశ్వరస్వామి, శివాలయం, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో..

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాగట్లపల్లి, రాచర్లగొల్లపల్లి, అల్మాస్‌పూర్ గ్రామాల్లో అయోధ్య రాములోరి అక్షింతల శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. రాచర్లగొల్లపల్లి, రాగట్లపల్లిల్లో రాములోరి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. వేదపండితులు, మహిళలు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బాలమల్లుపల్లె గ్రామంలో గడప గడపకు అయోధ్య శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకుడు కస్తూరి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశామని ఖండ ఇన్‌చార్జి దేవేందర్, మాజీ ఎంపీటీసీ కామిటికార్ పద్మ తెలిపారు. బీజేపీ నాయకులు సంతోశ్‌రెడ్డి, మహేందర్, మీస శంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వందరోజుల్లో అమలుచేయనున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. మండలశాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు లింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సులు నడపాలి



డీఎం మనోహర్‌కు వినతిపత్రం ఇస్తున్న రవిగౌడ్

సిరిసిల్లటౌన్: విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు సజావుగా చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు నడపాలని బీఆర్ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ కోరారు. శుక్రవారం సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల సమయాల్లో ప్రత్యేక బస్సులు నడిపించాలని కోరారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను రద్దు చేయాలి

చందుర్తి : నెలకోసారి నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మూడునెలలకోసారి నిర్వహించాలని చందుర్తి, రుద్రంగి మండలాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాధికారిని శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు పునఃసమీక్షించి, మూడు నెలలకోకసారి నిర్వహించాలని కోరారు.

విజయవంతం చేయండి

తంగళ్లపల్లి: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7న సిరిసిల్లలోని నెహ్రూనగర్ భవాని ఫంక్షన్‌హాల్‌లో జరగనున్న జిల్లాస్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. జిల్లాలో కార్మిక వర్గం, రైతాంగం, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. శంకర్, శ్రీనివాస్, శుభశేఖర్, దూస రాజమల్లు, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

సమయం లేదు మిత్రమా !

- హడావిడిగా ప్రారంభోత్సవాలు
- ఏర్పాటు చేయని శిలాఫలకాలు

వేములవాడరూరల్: సర్పంచుల పదవికాలం దగ్గర పడడంతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యేతో సర్పంచులు హడావిడిగా ప్రారంభోత్సవాలు జరుపుతున్నారు. కొన్ని గ్రామాల్లో ముందస్తు ప్రణాళిక లేకుండానే శిలాఫలకాలు ఏర్పాటు చేయకుండా నేలపైనే ఏర్పాటు చేసి నాయకునితో ప్రారంభోత్సవాలు చేయడంపై పలువురు గ్రామస్తులు అవాక్కవుతున్నారు. ఇందుకు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడమే నిదర్శనం. ఇందులో కొన్ని అభివృద్ధి పనుల్లో శిలాఫలకాన్ని ఏర్పాటు చేయకుండా నేలపైనే ఏర్పాటు చేసి పనులు ప్రారంభిస్తున్నట్లు ప్రజాప్రతినిధులతో ప్రారంభించిన తీరుపై గ్రామస్తులు పలు విమర్శలు చేస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని సూచించారు. ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.